RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

సంపుటి : 13 | సంచిక : 78 | రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 10 మంగళవారం,జూన్,2025 | పేజీలు : 4+ | ₹3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## బైకర్‌ను తప్పించబోయి ట్రాన్స్‌ఫార్మర్‌ను ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు

- బస్సు లో ప్రయాణిస్తున్న పదిమంది ప్రయాణికులకు గాయాలు
- క్షతగాత్రులను స్థానిక ఆసుపత్రులకు తరలించిన పోలీసులు







కందుకూరు,జూన్ 9(నగర నిజం) : బైకును తప్పించబోయి బైకిస్టు ఢీకొట్టి నేరుగా ట్రాన్స్ఫార్మర్ను ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో బస్సులో ప్రయాణిస్తున్న పదిమందికి గాయాలైన విషాద సంఘటన కందుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది.సిఐ సీతారాం కథనం ప్రకారం వివరాలు ఈవిధంగా ఉన్నాయి.జైత్వారం గ్రామానికి చెందిన సంగెం ప్రభాకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సోమవారం ఉదయం 6 గంటలకు జైత్వారం గ్రామానికి చెందిన సంగెం శ్రీశైలం స్ప్లెండర్ ప్లస్ బైక్ బిఆర్ నంబర్ ఎపి 29 బియు 3962 గల దానిపై తన భార్య శ్రీలత,కొడుకు ప్రణీత్ కుమార్ లతో కలసి కందుకూర్ చౌరస్తా నుండి జైత్వారం గ్రామానికి వస్తుండగా,మార్గ మధ్యలో కొత్తగూడ చౌరస్తా మీదుగా జైత్వారం వెళ్ళే రోడ్డుకి కుడి వైపుకి మల్లగా, అదే సమయములో శ్రీశైలం హైవే 765 పై కడ్తాల నుండి హైదరాబాద్ వైపుకి వస్తున్న అచ్చంపేట డిపోకి చెందిన సూపర్ లగ్జరీ బస్ బిఆర్ నంబర్ టీఎస్ 31జడ్ 0057 గల దానిని నడుపుతున్న వ్యక్తి అతి వేగంగా,అజాగ్రత్తగా వచ్చి బైక్ ని టక్కరి ఇచ్చి పక్కనే ఉన్న ట్రాన్స్ఫవర్మర్ పెద్ద కరెంట్ స్థంభాన్ని ఢీకొట్టడం జరిగిందని,ఈ ప్రమాదములో బైక్ పై ఉన్నవారికి,బస్ లో ఉన్నవారికి సుమారుగా 10 మందికి గాయాలు అయ్యయని తెలిపారు.బస్ డ్రైవరు వివరాలు తెలుసుకొనగా కృష్ణయ్య (47) అని పిర్యాదు పేర్కొనగా దానిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.ఈ సంఘటనను తెలుసుకొని ఘటనా స్థలానికి తమ సిబ్బందితో చేరుకొని గాయాల పాలైన క్షతగాత్రులను స్థానిక ప్రైవేటు ఆసుపత్రుల్లోకి తరలించి చికిత్స అందించడం జరిగిందని సిఐ తెలిపారు.

## ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకున్న వారికి ఆన్లైన్ చేయాలి

- జిల్లా కలెక్టరును కోరిన కందుకూరు మండల మాజీ వైస్ ఎంపిపి గంగుల శమంత ప్రభాకర్ రెడ్డి



కందుకూరు,జూన్ 9 (నగర నిజం) : ప్రజా పాలనలో ధరఖాస్తులు చేసుకున్న వారికి ఆన్లైన్ చేయాలని సోమవారం జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డిని కందుకూరు మండల మాజీ వైస్ ఎంపిపి గంగుల శమంత ప్రభాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల కో–ఆర్డినేటర్ ఎండి.అఫ్జల్ బేగ్ లు గ్రామస్థులతో కలసి కోరుతూ వినతిపత్రం అందజేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ, నేదునూరు గ్రామంలో 339 కుటుంబాల ప్రజా పాలనా ధరఖాస్తులు ఆన్లైన్ సుమారు 15 వందల కుటుంభాలు ప్రజా పాలనలో ధరఖాస్తులు పెట్టుకోగా అందులో 339 కుటుంబాల ధరఖాస్తులు ఆన్లైన్ కాలేదని వారు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 200 వందల యూనిట్స్ వరకు ఉచిత విద్యుత్,500 రూపాయలకె గ్యాస్ సిలిండర్,ఇందిరమ్మ ఇండ్లు ఇలా అనేక ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ధరఖాస్తు చేసుకోలేకపోతున్నారని వారు తెలిపారు.వీరందరి కుటుంబ వివరాలు ఆన్లైన్ ఎక్కించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు.ఈవినతి పత్రం అందజేసిన వారిలో సింగల్ విండో డైరెక్టర్ సాద పాండురంగారెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ అంకగల్ల పుష్ప దర్శన్,మైనారిటీ నాయకులు యండి.అజారోద్దీన్,యండి. పర్వేజ్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన జీనుగరాల విద్యార్థికి ప్రతిభా పురస్కారం

- హైదరాబాద్ లో జరిగిన బేడ బుడగ జంగం సమావేశంలో ప్రతిభ పురస్కారం అందుకున్న హేమాకాంత్




జూన్ 9,(నగరనిజం ప్రతినిధి)బేడ బుడగ జంగం కులానికి చెందిన 10వ తరగతి,ఇంటర్మీడియట్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బేడబుడగ జంగం హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభ పురస్కారాల కార్యక్రమం నిర్వహించారు.హైదరాబాద్ శాంతిచక్ర హాల్లో నిర్వహించిన ప్రతిభా పురస్కారాలు కార్యక్రమంలో ముఖ్య అతిథుల చేతుల మీదగా మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం జీనుగురాల గ్రామానికి వాసి సిరిగిరి హేమకాంత్,పుష్పలీల 10వ తరగతిలో మంచి మార్కులు సాధించిన సందర్భంగా శాలువాతో సన్మానించి,ప్రతిభ పురస్కార అవార్డుతో పాటు ప్రశంసాపత్రాన్ని అందజేశారు.సుదూర ప్రాంతాల నుంచి విద్యార్థులు తల్లి దండ్రులతో కలిసి కార్యక్రమానికి హాజరై వారి ప్రతిభ పురస్కారాన్ని మేధావులు, విద్యావంతులు మోటివేషన్ స్పీకర్స్ చేతుల మీదుగా అందుకున్నారు.ఉస్మానియా యూనివర్సిటీ ప్రిన్సిపల్ ఆచార్య చింతకింది ఖాసిం,మాజీ ఐడీఏఎస్ అధికారి పీఎస్ఎన్ మూర్తి,బేడ బుడగ జంగం జాతిపిత డాక్టర్ ఎన్ఆర్ వెంకటేశం,బేడ బుడగ జంగం ఆణిముత్యం డిఎస్పి మదనం గంగాధర్,మోటివేషనల్ స్పీకర్ సిద్ద ఆర్ వెంకట్,సినీహీరో నవీన్ రాజ్,బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు సిరిగిరి మన్యం,జాతీయ అధ్యక్షులు కోడిగంటి నరసింహ,రాష్ట్ర అధ్యక్షులు కడమంచి సహదేవ్,ఆల్ ఇండియా బిబిజే ఉపాధ్యక్షులు తూర్పాటి పాండు,ముఖ్య అతిథులుగా పాల్గొని అద్భుతమైన సందేశంతో విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపారు.

## పాఠశాలలు ప్రారంభమయ్యే లోపు యూనిఫాంలను అందించేందుకు సిద్ధం

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్




వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 9 నగర నిజం : వికారాబాద్ జిల్లాలో పాఠశాలలు ప్రారంభంలోపు యూనిఫాంలను అందించేందుకు సిద్ధం చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి బడిబాట, పాఠశాలలో యూనిఫాంలు, పాఠ్య పుస్తకాల అందుబాటు, ఇందిరా మహిళా శక్తి భవనాలు, సౌర విద్యుత్తు ప్లాంట్ల గ్రౌండింగ్, పెట్రోల్ పంపులు ఏర్పాటు, అర్హత ఉన్న మహిళలందరిని స్వయం సహాయక సంఘాల్లోకి చేర్చుకోవడంతో పాటు కొత్తగా ఎంపికైన గ్రూప్ నాయకులకు జిల్లా స్థాయిలో శిక్షణ, అంగవైకల్యం కలిగిన వారి నిర్ధారణ నిమిత్తం సదరం/యుడిఐ కింద మూల్యాంకనం తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క లు ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చేపట్టాల్సిన విధివిధానాలపై పలు సూచనలు , సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లాలో పాఠశాలల్లో విద్యార్థులకు యూనిఫాంలు, మహిళా శక్తి భవన నిర్మాణం, పెట్రోల్ బంకుల ఏర్పాటుపై కలెక్టర్ వివరిస్తూ...జిల్లాలోని పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు అందించేందుకు 65 వేల యూనిఫాంలు అవసరం ఉందని ఇప్పటికే 61 వేల యూనిఫాంలు సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. మిగతావి పాఠశాల పునఃప్రారంభం లోపు పూర్తి చేసి అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ మహిళా శక్తి భవనాన్ని కలెక్టరేట్ ఆవరణలో నిర్మించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. మహిళా సాధికారత కోసం మహిళలను ప్రోత్సహించే దిశగా పెట్రోల్ బంకుల ఏర్పాటుకు స్థలాల కేటాయింపుకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ వివరించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ నుండి అదనపు కలెక్టర్ సుధీర్, డీఆర్డిఓ శ్రీనివాస్, డిపిఓ జయసుధ, డిఇఓ రేణుకా దేవి, వయోజన విద్యాధికారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రజలకు అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి

- ప్రజావాణికి 84 ఫిర్యాదులు
- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్




వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 9 నగర నిజం :ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రజలకు అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి జిల్లా ఆదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, ఆర్డిఓ వాసు చంద్ర లతో కలసి విజ్ఞప్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారులు ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను సత్వర పరిష్కారానికి అధికారులకు కృషి చేయాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు, బడిబాట, వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. చౌక ధర దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ పై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని అదేవిధంగా మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ చేసి పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రజావాణిలో (84) దరఖాస్తులు రాగా రెవెన్యూ సమస్యలతో పాటు వ్యవసాయ, భూముల సర్వే, పెన్షన్లు, ఆర్టీసీ, ఇండ్ల, రేషన్ కార్డు లు మంజూరి తదితర అంశాలపై విజ్ఞప్తులు వచ్చాయి.

## క్యాన్సర్‌తో బాధపడే నిరుపేదలకు జగ్గారెడ్డి అపన్న హస్తం

- క్యాన్సర్ పేషంట్ ను పరామర్శించిన జగ్గారెడ్డి



సంగారెడ్డి జూన్ 9 (నగరనిజం న్యూస్ ) క్యాన్సర్ తో బాధపడే నిరుపేదలకు పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గ రెడ్డి అపన్న హస్తం అందించారు. సంగారెడ్డి పట్టణం లో నీ సోమేశ్వర వాడ కు చెందిన రాణి కిబ్రెస్ట్ క్యాన్సర్ వచ్చింది. విష్యం తెలుసుకున్న జగ్గ రెడ్డి క్యాన్సర్ పేషంట్ ఇంటికి వెల్లలి పరామర్శించారు. . సందర్బంగా జగ్గ రెడ్డి మాట్లాడుతూ క్యాన్సర్ ట్రీట్ మెంట్ లక్షల రూపాయల తో కూడుకున్న వ్యవహారం కావడం తో పేద లు ఆర్థికం గా చితికిపోతున్నరు.తన నియోజకవర్గం లో క్యాన్సర్ తో బాధపడే నిరుపేద లకు ట్రీట్ మెంట్ కోసం ఆర్థిక సహకారం అందించాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు.ఈ సందర్బంగా క్యాన్సర్ పేషంట్ రాణమ్మ కు ట్రీట్ మెంట్ కోసం నాలుగు లక్షలు రూపాయల ఆర్థిక సహాయం జగ్గారెడ్డి అందించారు సంగారెడ్డి పట్టణం లో నీ సోమేశ్వర వాడ కు చెందిన రాణి కిబ్రెస్ట్ క్యాన్సర్ వచ్చింది ట్రీట్ మెంట్ కోసం ఆర్థిక సహాయం నాలుగు లక్షలు అందించాను స్పెసిఫిక్ గా మీడియా ముందుకు రావడానికి కారణం క్యాన్సర్ అనేది ఎవ్వరికీ రావొద్దు క్యాన్సర్ బాధితుల ది టెన్షన్ లతో కూడిన జీవితం క్యాన్సర్ ట్రీట్ మెంట్ లక్షల రూపాయల తో కూడుకున్న వ్యవహారం కావడం తో పేద లు ఆర్థికం గా చితికిపోతున్నరు లక్షల రూపాయల ఖర్చు చేసినా కొన్ని సందర్భాల్లో బతకడం లేదు... ఆ పేషంట్ ట్రీట్ మెంట్ కోసం అప్పులు చేసిన ఆ కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు నా నియోజకవర్గానికి చెందిన ఆర్థిక స్థోమత లేని పేద క్యాన్సర్ పేషెంట్ల కు ఆర్థిక సహకారం అందించాలని నిర్ణయించుకున్నా ను మొన్న సదాశివపేట లో క్యాన్సర్ పేషంట్ కు 10 లక్షల రూపాయలు, ఈరోజు సంగారెడ్డి పట్టణానికి చెందిన క్యాన్సర్ పేషంట్ కు 4 లక్షల రూపాయలు ఆర్థిక సహకారం అందించాను . నా వద్దకు ఆరోగ్య సమస్య ల ట్రీట్ మెంట్ కోసం సహాయం కావాలని ఎంతోమంది వస్తారు.. వారికి నా ద్వారా సహాయం అందుతుంది. కానీ ఎన్నడూ మీడియా లో రా దు. అది నాకిష్టం ఉండదు ఇలా మీడియా ముందుకు రావడానికి ప్రధాన కారణం రాష్ట్రం లో ఎంతో మంది దాతలు ఉన్నారు. క్యాన్సర్ పేషంట్ లకు వారి ద్వారా సహాయం దొరుకుతుందనే ఉద్దేశ్యం తో మీడియా ముఖంగా అందించడం జరిగింది.



# ఆధునిక అంబేద్కర్‌లా సీఎం రేవంత్ రెడ్డి దళితుల పక్షాన నిలిచారు

- ప్రజా ప్రభుత్వ ఏర్పాటుతో దళిత, గిరిజనులకు స్వేచ్ఛ గాలి పీల్చే అవకాశం
- ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం



హైదరాబాద్ జూన్ 9 (నగర నిజం న్యూస్ ) ఆధునిక అంబేద్కర్‌లా సీఎం రేవంత్ రెడ్డి దళితుల పక్షాన నిలిచి ప్రజా ప్రభుత్వ ఏర్పాటుతో దళిత, గిరిజనులకు స్వేచ్ఛ గాలి పీల్చే అవకాశం కల్పించారని ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ ప్రీతం అన్నారు.సోమవారం హ్గంది భవన్ లో మేదిఒయా సంమావేశం లో మాట్లాడుతూ అడ్లూరి లక్ష్మణ్, వివేక్ లను కేబినెట్‌లోకి తీసుకోవడం ద్వారా సాధారణ కార్యకర్తలకు సీఎం రేవంత్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గౌరవం అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో దళితుల గొంతు నొక్కే ప్రయత్నం జరిగింది స్వరాష్ట్ర సాధనలో దళితులు, గిరిజనులు పోరాడిన త్యాగాలకు కాంగ్రెస్ స్ఫూర్తిదాయక గౌరవం బీఆర్ఎస్ పాలనలో ఎస్సీల భూములను పార్టీ కార్యాలయాల కోసం కేటాయించడం చిన్నచూపు చుసిన్దన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే స్పీకర్‌గా గడ్డం ప్రసాద్‌ను నియమించి దళితులను గౌరవించింది దళితుడిని డిప్యూటీ సీఎం, ఫైనాన్స్ మినిస్టర్‌గా చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే దళితులకు గౌరవస్థానం కల్పించిన కాంగ్రెస్ పార్టీకి చరిత్రలో ప్రత్యేక స్థానం గత పదేళ్ల బిఆర్ ఎస్ పాలనలో లేని విధంగా కాస్మొటిక్ చార్జీలు 50 శాతం మెస్ చార్జీలు 200 శాతం పెంచిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. 50 చోట్ల 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ,సీఎం రేవంత్ రెడ్డిది ఎస్సీల సుదీర్ఘ 30 సంవత్సరాల కల ఎస్సీ వర్గీకరణను ఒక్క సంతకంతో పూర్తి చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీది కాంగ్రెస్ ప్రభుత్వంపై బిఆర్ఎస్ దుష్ప్రచారం మానేసి అభివృద్ధి పై చర్చకు రండి ఎంగిల మేతులకు ఆశపడి కాంగ్రెస్ ప్రభుత్వం పై దుష్ప్రచారం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరిఇంచారు. మిగిలిన కేబినెట్ బెర్త్ లతో పాటు కార్పొరేషన్ చైర్మన్లలో బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ సముచిత స్థానం కల్పిస్తుంది రాజీవ్ యువ వికాసం తో 5 లక్షల మందికి ఉపాధి కల్పించే ప్రయత్నం సీఎం రేవంత్ రెడ్డిని బలపరిచే విధంగా రాష్ట్ర వ్యాప్త పర్యటనలకు శ్రీకారం చుట్టబోతున్నట్లు తెలిపారు.

# సర్కారు బడుల్లో నాణ్యమైన విద్య లభిస్తుంది

- ఏసీపీ పి.మధుసూధన్‌రెడ్డి





చౌటుప్పల్ జూన్ 09 (నగరనిజం న్యూస్ ) సర్కారు బడుల్లో నాణ్యమైన విద్య లభిస్తున్నదని ఏసీపీ పి.మధుసూధన్‌రెడ్డి అన్నారు. సోమవారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో బడుగు రామస్వామి, కమలమ్మ, పాలకూర్ల శివయ్యగౌడ్ స్మారక ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10వ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు జ్ఞాన దీప్తి పురస్కారాలను అందజేసి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాలో ఉన్న సౌకర్యాలను అనుకూలంగా మలుచుకుని విద్యార్థులు ఎదుగాలన్నారు.చిన్నతనం నుంచే చదువులపై ఏకాగ్రత సాధించాలన్నారు. తద్వారా భవిష్యత్‌లో ఉన్నతస్థాయికి చేరుకునే అవకాశం ఉంటుందన్నారు. ఇందుకోసం ప్రతిఒక్కరూ సమున్నత వ్యక్తిత్వం, సౌశీల్యంను పెంపొందించుకోవాలన్నారు. అంతేకాకుండా మొబైల్ ఫోన్ల వాడకం తగ్గించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు శ్రీరాములు, పాలకూర్ల మురళీ గౌడ్, దబ్బేటి శేఖర్, అక్షయ, పోలోజు రాజు, వెంకటాచారి పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ లో జాతీయ బిసి సంఘం నేత నిరాహార దీక్ష



దేవరకొండ జూన్ 9 (నగరనిజం న్యూస్ )సామజిక వేత్త, జాతీయ బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ ను పోలిఉసులు ముందస్తు అక్రమ అరెస్ట్ చేసారు.సోమవారం ఉదయం 10 గంటలకు తన స్వగృహానికి దేవరకొండ పోలీసులు వచ్చి ముందస్తుగా అక్రమ అరెస్టు చేయడం జరిగింది. ఎందుకని అడగగా 42% బీసీ రిజర్వేషన్, నిరుద్యోగ సమస్యలను గళం ఎత్తుతారు అనే ఉద్దేశం తో, అసెంబ్లీ ముట్టడి చేస్తారు అని ముందస్తు అరెస్ట్ చేశారని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.దీనితో పోలీస్ స్టేషన్ లోనే నిరాహార దీక్ష చేపట్టారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూఈ అరెస్ట్ లకు భయపడేది లేదన్నారు.నిత్యం ప్రజా సమస్యల కోసం నిరుద్యోగ సమస్యల కోసం 42 శాతం బీసీ రిజర్వేషన్లు కల్పించి స్థానిక సంస్థల ఎలక్షన్స్ జరిపే వరకు మా పోరాటం ఆగదు అని తెలిపారు,నా జీవితం ప్రజల కు అంకితం అని తెలిపారు.

# ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించాలి

- బడిబాట కార్యక్రమం లో శివసేన తెలంగాణ రాష్ట్ర ప్రాథనా కార్యదర్శి ఏ సుదర్శన్




ఉప్పల్,జూన్ 9 (నగరనిజం న్యూస్) ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించాలి అన్న నినాదం తో ఉప్పల్ నియోజకవర్గం రామంతపూర్ లో శివసేన తెలంగాణ రాష్ట్ర ప్రాథనా కార్యదర్శి ఏ సుదర్శన్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ ఉద్యోగం చేసుకుంటూ ప్రైవేట్ స్కూల్లో వేయడం దేనికి సంకేతం ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా సరే ప్రభుత్వంలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు అన్ని డిపార్ట్మెంట్ల వాళ్లు తమ పిల్లలను ప్రభుత్వ స్కూల్లో వేయాలని ఆయన డిమాండ్ చేసారు. ప్రభుత్వ ఉద్యోగం చేసుకుంటూ ప్రభుత్వం నుంచి జీతం తీసుకుంటూ ప్రైవేట్ స్కూల్లో వేయడం ప్రభుత్వాన్ని అవమానించడమే ఈరోజు మీరు ఉద్యోగాలు చేస్తుంటే ప్రభుత్వం స్కూల్లో చదివారు కదా కాబట్టి ప్రభుత్వ స్కూళ్లను గౌరవించండి, ప్రభుత్వ స్కూళ్లలో తమ తమ పిల్లలను జాయిన్ చేయండని విజ్ఞప్తి చేసారు.ఈ కార్యక్రమం లో శివసేన తెలంగాణ రాష్ట్ర ప్రాథనా కార్యదర్శి అనురాధ , హెచ్ఎం పరమేశ్వర్ రెడ్డి , స్కూల్ పిల్లలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చదివించండి: ఎంఈఓ





కొల్లాపూర్ జూన్ 9 (నగరనిజం)పాన్ గల్ మండల పరిదిలో బడిబాట కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉదయం కేతపల్లి గ్రామం గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీసర్పంచ్ శ్రీనివాసరెడ్డి, గ్రామ కార్యదర్శి పరశు రాం, ప్రాథమిక పాఠశాలలు మరియు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం, అలాగే అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామ మహిళలు, ప్రజలు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పాల్గొన్న మాజీ సర్పంచు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, అనుభవం ఉన్న ఉపాధ్యాయులు అందుబాటులో ఉంటారని, అందుకని ప్రజలు ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చదివించుకోవాలని బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరారు. మండల విద్యాధికారి బి శ్రీనివాసులు మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో ఆహ్లాదకరమైన బడి వాతావరణం, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉండటమే కాకుండా విద్యార్థులకు ఎన్నో వసతులు సమకూరుస్తుందని, ప్రజలు ప్రభుత్వ పాఠశాలల సేవలను వినియోగించుకొని తమ పిల్లలకు చక్కటి భవిష్యత్తుని ఇవ్వాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేతేపల్లి హైస్కూల్ ఉపాధ్యాయులు మరియు కేతపల్లి భగత్ సింగ్ నగర్ ప్రాథమిక పాఠశాల మరియు కేతపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి: టిజిఆప్ట రాష్ట్ర ప్రధానకార్యదర్శి డా.ఎర్రం నాగేంద్రం



హైదరాబాద్ / బషీరాబాగ్ జూన్9( నగరనిజం) తెలంగాణ రాష్ట్ర పార్ట్ టైం లెక్చరర్ అసోసియేషన్( టీజీఆప్ట) ప్రతినిధులు సోమవారం బషీరాబాగ్ లోని విద్యాకమిషన్ సభ్యులు అయిన ప్రొఫెసర్ పి.ఎల్.విశ్వేశ్వర్ రావు, డా. చారకొండ వెంకటేష్ లను కలిసి పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలు ప్రభుత్వ సహాయం తదితర అంశాలను విద్యాకమిషన్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా 12 యూనివర్సిటీలో పనిచేస్తున్నటువంటి పార్ట్ టైం అధ్యాపకులం అందరం సంఘటితంగా సంయుక్తంగా ప్రజా పాలనకు సపోర్ట్ చేసిన వ్యక్తులుగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కృషి చేసిన వ్యక్తులుగా రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్నటువంటి 900 మంది పార్ట్ టైం లెక్చరర్లకు 12 నెలల జీతం( ఎం టి ఎస్ / బేసిక్ పే) అయినా కన్సలిడేటెడ్ పేమెంట్ అయినా 12 నెలల జీతం ఇస్తూ మా యొక్క ఆర్థిక అసమానతలను సరిసిద్ది ఆర్థిక భరోసా ఇస్తారని ఆశిస్తున్నామని, ప్రపంచంలోనే ఉన్నత చదువులు చదివిన మేము పీహెచ్డీలు పూర్తి చేసుకుని యూనివర్శిటీ లలో చదువువుకున్న మొదటితరం విద్యార్థులం కావడం, తెలంగాణ ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొన్న వాళ్ళం కావడం, అయినా గతప్రభుత్వం మమ్మల్ని పట్టించుకోలేదు. వీలైనంత త్వరలో ప్రత్యేక చొరవ తీసుకొని పార్ట్ టైం అధ్యాపకులకు 12 నెలలు జీతాలు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. గత ప్రభుత్వం నుంచి గుర్తింపు గత పదిసంవత్సరాలుగా పార్ట్ టైం అధ్యాపకులకు మేలు జరగలేదని, కాంగ్రెస్ ఈ ప్రభుత్వంలో జరుగుతుందని నమ్మకం మాకుందని, దయచేసి మా యొక్క విజ్ఞప్తిని మన్నించి మా యొక్క సాధక బాధలు తెలిసిన వ్యక్తిగా మా తరఫున నిలబడే వ్యక్తిగా ప్రజాపాలనకు నాయకత్వం వహిస్తున్నటువంటి ముఖ్యమంత్రి మాకు తప్పనిసరిగా న్యాయం చేస్తారని ఆశిస్తున్నామని, ఈ రాష్ట్రంలో అంగన్వాడి కార్యకర్తలు ఆశవర్కర్లు పారిశుద్ధ కార్మికులకు సైతం నేలకు జీతాలు ఉన్నాయి. కానీ యూనివర్సిటీ స్థాయిలో చదువుకొని ప్రపంచంలోనే ఉన్నత విద్య అయినటువంటి పీహెచ్డీ పూర్తిచేసి టీచింగ్ చేస్తున్న మాకు గంట గంటకు జీతాలు , ఆదివారం, సెలవు దినాలు, గణతంత్ర దినోత్సవం, స్వాతంత్ర దినోత్సవం ఇలా నెల జీతం లేకపోవడం చాలా బాధాకరం మా యొక్క జీవితాలు అగమ్యగోచరంగా ఉన్నాయని ముఖ్యమంత్రి తో మాట్లాడి మా సమస్యకు పరిష్కారం చూపాలని సైన్స్, ఆర్ట్స్ తేడా లేకుండా 12 నెలల జీతం వచ్చేలా చూడాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ప్రొఫెసర్ విశ్వేశ్వర్ రావు , డా చారకొండ వెంకటేష్ లు మీ సమస్య పరిష్కారానికి కృషిచేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిజిఆప్ట రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, డా.ఎర్రం నాగేంద్రం, వ్యవస్థాపక అధ్యక్షులు డా.మేడి రమణ, ఉపాదక్షులు డా. ఎం.కుమార స్వామి, డా. బి శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ డా. పి శ్రీలక్ష్మి రెడ్డి, (సైఫాబాద్ కళాశాల), వర్కింగ్ ప్రెసిడెంట్ డా.మంచాల లింగస్వామి,(ఉస్మానియా యూనివర్శిటీ సైన్సు కళాశాల), డా. బి. కవిత,( వీర నారి చాకలి ఐలమ్మ మహిళ విశ్వవిద్యాలయం) సైఫాబాద్ కళాశాల అధ్యక్షులు డా.కె శేఖర్, నిజాం కళాశాల ప్రతినిధి డా.కె.యుగందర్, డా ఎం. మహేష్, డా ఏ. కొండల్, డా భీమ్ రావు, డా. మాధవి( జెనెటిక్స్ విభాగం), డా.పల్లవి , డా. ఎండి ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలలు కళాశాలల ఫీజులు నియంత్రించాలి.

- బిఆర్ఎస్వి స్టేట్ జనరల్ సెక్రటరీ అశ్వంత్ కుమార్



కూకట్పల్లి జూన్ 09,(నగర నిజం ప్రతినిధి) :ప్రైవేటు కళాశాల, పాఠశాలల్లో ఫీజులను కట్టడి చేయాలనీ బిఆర్ఎస్వి స్టేట్ జనరల్‌సెక్రటరీ డిమాండ్ చేయడం జరిగింది. డొనేషన్ అడ్మిషన్ పేరుతో ప్రవేటు పాఠశాలలు కళాశాలలు విద్యార్థుల తల్లితండ్రులనుండి విపరీతమైన డబ్బులు వసూలు చేసి చదువును వ్యాపారంగా మర్చుతున్నారని ఫీజులు యూనిఫాం పుస్తకాల పేరుతో మోయలేని ఆర్థికభారాన్ని మోపుతున్నారని అశ్వంత్ కుమార్ ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. విద్యాహక్కు చట్టానికి తూట్లు పొడుస్తు ఎవరికి వారు రాసుకున్న చట్టాన్ని అమలు చేస్తున్నారని విద్యా సంవత్సరం ప్రారంభం కావస్తున్న ఫీజుల నియంత్రణ పై ప్రభుత్వం ఎటువంటి ప్రకటన చేయపోవడం దురదృష్ఠకరమని అశ్వంత్ కుమార్ అన్నారు. ప్రవేటు పాఠశాలలు ఇష్టానుసారంగా ఫీజులు పెంచుతూ లాభార్జన చేస్తున్నాయని విద్యను వ్యాపారంగా మారిస్తే దేశభవిష్యత్ ప్రమాదంలో పడుతుందని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విద్యాహక్కు చట్టాన్ని అమలుపరిచి ప్రవేటు కళాశాలలను పాఠశాలలను కట్టడి చేయాలని అశ్వంత్ కుమార్ కోరడం జరిగింది.బీ.ఎల్.ఓలకు గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలి

# రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి



మెదక్ బ్యూరో/ నగర నిజం: బూత్ స్థాయి అధికారులకు (బీఎల్ఓ) గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలని, ఈ నెల 25వ తేదీ లోపు ఈ ప్రక్రియను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి సూచించారు. సోమవారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ, 1200 లకు పైగా ఓటర్లు ఉన్న చోట కొత్తగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఇదివరకు 1500 వరకు ఓటర్లు ఉంటే ఒక పోలింగ్ కేంద్రంగా ఏర్పాటు చేశామని, ప్రస్తుతం 1200 లోపు ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ మేరకు కొత్తగా గుర్తించిన పోలింగ్ కేంద్రాలతో కూడిన ప్రతిపాదనల జాబితాను ఈ నెల 20వ తేదీ లోపు పంపించాలని కలెక్టర్లకు సూచించారు. అదేవిధంగా అవసరమైన చోట కొత్తగా బూత్ లెవెల్ అధికారులను నియమించాలని, వారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా స్థానికులై ఉండాలని, ఒకవేళ అందుబాటులో లేని పక్షంలో అంగన్వాడీ కార్యకర్తలను నియమించవచ్చని తెలిపారు. ఎస్.ఎస్.ఆర్-2026 ప్రక్రియ కోసం చేపట్టాల్సిన కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని, ఈ నెల 15 వ తేదీ లోపు తమకు వివరాలు సమర్పించాలని సీఈఓ సూచించారు. వీడియో కాన్ఫరెన్సులో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అదనపు కలెక్టర్ నగేష్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇన్చార్జి భీమ్ భరత్ చిన్నమంగళారంలో ఇందిరమ్మ ఇండ్ల సర్టిఫికెట్ల పంపిణీ, పనులు ప్రారంభం



మొయినాబాద్, జూన్ 09(నగర నిజం): తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి ప్రభుత్వం ద్వారా అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని, ఇళ్లు నాణ్యతతో నిర్మించుకోవాలని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇన్చార్జి భీమభరత్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కొత్త జైపాల్రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఉపసర్పంచ్ ల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు అల్లం శ్రీనివాసరెడ్డిలు పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని చిన్నమంగళారం గ్రామంలో పేదలకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల సర్టిఫికెట్ల కార్యక్రమంతో పాటు ఇండ్ల పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ గత పదేళ్ల పాలన కంటే ప్రస్తుతం సంవత్సరన్నర కాలంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, అర్హులైన పేదలందరికి సన్నబియ్యం, గ్యాస్ సబ్సిడీ, ఇందిరమ్మ ఇండ్లు, నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం కల్పించడంతో పాటు నాడు గ్రామగ్రామాన భూ భారతి నిర్వహించి రైతుల సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని పేర్కొన్నారు. పేదల అభివృద్ధి సంక్షేమంగా ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. నూతన మంత్రుల కేటాయింపులో జాతీయ స్థాయి నుంచి రాష్ట్రం వరకు తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధి ధ్యేయంగా మంత్రి పదవులు అందేలా చూడడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇండ్లను అన్ని గ్రామాలలో అర్హులైన లబ్ధిదారులందరూ చక్కగా నిర్మించుకోవాలని సూచించారు. ప్రభుత్వం ద్వారా నిర్మించుకునే లబ్ధిదారులకు ఐదు లక్షల రూపాయలు అందించడం జరుగుతుందని అవి దశల వారిగా వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానయ్య, కొత్త జైపాల్ రెడ్డి, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలకృష్ణారెడ్డి, కాశీంబౌలి మాజీ ఉపసర్పంచ్ జయరాంరెడ్డి, మండల పిషర్మెన్ కమిటీ అధ్యక్షులు భిక్షపతి, మండల నాయకుడు బండ్లగూడ సురేష్ గౌడ్, అండాపూర్ చాకలి శ్రీశైలం, మాణిక్యరెడ్డి, మహేందర్ గౌడ్, కేబుల్ రాజు, మాజీ సర్పంచ్ పురానం వీరభద్రస్వామి, కనగళ్ల రాజు, ప్రభాకర్ రెడ్డి, వీరన్నపేట్ విఠల్, చంద్రశేఖర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమంలో పిర్యాదిదారుల నుండి ఫిర్యాదుల స్వీకరింన : జిల్లా ఎస్.పి. డి.వి. శ్రీనివాస రావు ఐ.పి.ఎస్.



మెదక్ బ్యూరో/ నగర నిజం- మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి..డి.వి. శ్రీనివాస రావు ఐ.పి.ఎస్. ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది. సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్ఐ మరియు సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్.పి.. డి. వి. శ్రీనివాస రావు ఐ.పి.ఎస్. తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు.

# మినీ చెత్త డంపింగ్ యార్డ్‌ని తలపిస్తున్న జయశంకర్ కాలనీ,ఎన్టీఆర్ నగర్

- దోమలు,ఈగలు విజృంభిస్తుండడంతో వ్యాధులు ప్రబలుతాయని భయాందోళన చెందుతున్న ప్రజలు.
- స్థానిక కార్పొరేటర్ కి, జిహెచ్ఎంసి అధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితం శూన్యం.



కూకట్పల్లి, జూన్ 09:(నగర నిజం ప్రతినిధి) :శేరిలింగంపల్లి నియోజకవర్గంలో 124 ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మ బండ జయశంకర్ కాలనీ,ఎన్టీఆర్ నగర్ పరిధిలోని ప్రజలను పారిశుద్ధ్య సమస్య వెంటాడుతోంది.భరించలేని దుర్వాసనతో మురికి కూపంలా తయారైంది.దోమలు దండయాత్రతో జనం అవస్థలు పడుతున్నా అధికారులకు చీమ కుట్టినట్లు అయినా లేదని స్థానికులు మండిపడుతున్నారు.ఈ ప్రాంతంలోని వ్యర్థాలను పారిశుద్ధ్య అధికారులు ఇంతవరకు తొలగించలేదు.దీంతో వర్షం పడినప్పుడల్లా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రజలు వాపోతున్నారు. ఎన్టీఆర్ నగర్ కాలనీ మజీద్,బెతెల్ గాస్పల్ చర్చ్ దగ్గర బ్లాక్ నెంబర్ 136,143,144,145 వీటి మధ్యఖాళీ స్థలం పరిసర ప్రాంతాల్లో ఎక్కడ చూసినా చెత్తా చెదారంతో నిండిపోయాయి.జిహెచ్ఎంసి అధికారులు చెత్త కుండీలు ఏర్పాటు చేయకపోవడంతో ఇక్కడ ఖాళీ స్థలంలోనే చెత్త వేస్తున్నారు.దీంతో ఈ ప్రాంతం మినీ చెత్త డంపింగ్ యార్డ్?ని తలపిస్తోంది.పారిశుద్ధ్య నిర్వహణ లోపంతో కాలనీల్లోని డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా మారింది.రాత్రి అయితే చాలు దోమల బెడదతో కాలనీవాసులు హడలిపోతున్నారు.చిన్నపిల్లలు,పెద్దవాళ్లు కూడా అనారోగ్య సమస్యలకు గురవుతున్నారు.వీధుల్లోని చెత్తను శుభ్రం చేసే సిబ్బందే కరవయ్యారు.ఎన్టీఆర్ నగర్ మజీద్,బెతెల్ గాస్పల్ చర్చ్ దగ్గర అలాగే బ్లాక్ నెంబర్ 136,143,144,145 మధ్యలోని చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలని జిహెచ్ఎంసి అధికారులకు ఫిర్యాదు చేసినా అర్జీలు పెట్టుకున్నా ఫలితం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇక రాత్రి అయితే చాలు దోమల బెడదతో కాలనీవాసులు హడలిపోతున్నారు.దీనికితోడు కుక్కలు,పందులు,గేదెలు చెత్తను చిందరవందర చేసేస్తుండడందో పరిసర ప్రాంతాల్లో తీవ్ర దుర్గంధం రాజ్యమేలుతోంది.దీనికి తోడు దోమలు,ఈగలు విజృంభిస్తుండడంతో అంటువ్యాధులు,జ్వరాలు ప్రబలే అవకాశం ఉందని ప్రజలు భయాందోళన చెందుతున్నారు.రహదారుల పైకి చెత్తాచెదారం చేరడంతో ఆయా మార్గాల్లో రాకపోకలు సాగించేందుకు వాహనదారులు,పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు.కాగా కొంతమంది నివాసితులు తమ ఇళ్లలోని చెత్తను ఖాళీ స్థలం ఉన్న బ్లాక్ మధ్యలో వేసేస్తుండడంతో అవి వ్యర్థాలతో పేరుకుపోతున్నాయి.జిహెచ్ఎంసి అధికారులు పర్మినెంట్ పారిశుద్ధ్య కార్మికులతో చెత్త లేకుండా శుభ్రం చేయాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ఈ సమస్య పరిష్కారం కాకపోగా మరింత జఠిలమవుతోందని జయశంకర్ కాలనీ,ఎన్టీఆర్ నగర్ కాలనీ వాసులు వాపోతున్నారు.జిహెచ్ఎంసి అధికారులు ప్రజల గోడును ఆలకించి,చెత్త సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ఇక్కడి స్థానిక ప్రజలు వేడుకుంటున్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించండి: జిల్లా కలెక్టర్

- ప్రజావాణిలో 50 దరఖాస్తులు స్వీకరణ
- ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.
- సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహణ .



మెదక్ బ్యూరో / నగర నిజం: , 09 జూన్-2025. ఈ సందర్భంగా వచ్చిన 50 ఫిర్యాదులను, వినతులను ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ లు స్వీకరించారు. ధరణి 23, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు -02, రుణమాఫీ -02,ఇతర సమస్యల-23 మొత్తం- 50 దరఖాస్తులు స్వీకరించడం జరిగింది.అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు సిఫారసు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వ్యయప్రయాసలకోర్చి వస్తున్న ప్రజల సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ఫిర్యాదులను శాఖల వారీగా స్వీకరించి వాటి పరిష్కారానికి ప్రాధాన్యమివ్వాలన్నారు. ప్రజావాణిలో వస్తున్న ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా వెంటనే పరిష్కరించాలని, తిరస్కరించిన పక్షంలో అందుకు గల కారణాలను అర్జీదారుడికి తెలియజేస్తూ లిఖితపూర్వక వివరణ అందజే యాలన్నారు.కార్యక్రమంలో , అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, కలెక్టరేట్ విభాగాల అధికారులు పాల్గొన్నారు.మనోహరాబాద్ మండల పరిధిలోని కాలాకల్ , ముప్పిరెడ్డిపల్లి, రామయపల్లి పెద్ద చెరువు అక్రమ నిర్మాణాలపై గ్రామం లోని నాలుగు కుంటలను సర్వే నిర్వహించిన రెవెన్యూ ,ఇరిగేషన్ అధికారులు.

# మనోహరాబాద్ మండల పరిధిలోని కాలాకల్ , ముప్పిరెడ్డిపల్లి, రామయపల్లి పెద్ద చెరువు అక్రమ నిర్మాణాలపై గ్రామం లోని నాలుగు కుంటలను సర్వే నిర్వహించిన రెవెన్యూ ,ఇరిగేషన్ అధికారులు.



- ఎఫ్ టి ఎల్ బఫెలో యదేచ్చగా అక్రమ నిర్మాణాలు,
- మత్తులో హెచ్ఎండిఏ, సంబంధిత శాఖ అధికారులు.
- ఉమ్మడి మెదక్ జిల్లాలోని సంగారెడ్డి ,సిద్దిపేట్ ,మెదక్ జిల్లాలో చెరులను ఆక్రమిస్తున్న అక్రమార్కులు.

మెదక్ బ్యూరో/నగర నిజం: మనోహరాబాద్: వివరాల్లోకి వెళితే మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల పరిధిలోని కళాకారు ముప్పిరెడ్డిపల్లి రామయ్యపల్లి పెద్ద చెరువు లో అక్రమ నిర్మాణాలు చేస్తున్నారని పలువురు ఫిర్యాదు చేయడంతో రంగంలోకి దిగిన ఇరిగేషన్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ దీక్షిత్ ఆధ్వర్యంలో కలకల్లోని ఆరుకుంటలను ఇన్స్పెక్షన్ నిర్వహించడం జరిగిందని, ముప్పిరెడ్డిపల్లి గ్రామంలో కొన్ని చెరువులను, రామయపల్లి పెద్ద చెరువు అనుకున్నటువంటి అక్రమ వెంచర్ అక్రమ కట్టడాలపై అధికారులకు నివేదిక అందజేయడం జరుగుతుందని రెవెన్యూ , ఇరిగేషన్ అధికారులు మీడియాతో తెలిపారు.ఉమ్మడి మెదక్ జిల్లాలోని సంగారెడ్డి ,సిద్దిపేట్ ,మెదక్ జిల్లాలో చెరులను ఆక్రమిస్తున్న అక్రమార్కులు. హెచ్ఎండి ఆక్ట్ ప్రకారం బఫర్ జోన్ లో గ్రీనరీని అభివృద్ధి చేయాలె కాని అక్రమంగా నిర్మిస్తున్న వెంచర్లను, షెడ్లను, తొలగించాలని ప్రజా సంఘాలు మీడియాతో వాపోయాయి.

# కొరిపల్లి శ్రీనివాస్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



ఖమ్మం: జూన్ 9, ( నగరం నిజం బ్యూరో ): ఖమ్మం : డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ ఆయన పుట్టినరోజు సందర్భంగా మంగళవారం రెవిన్యూ శాఖ మంత్రి శ్రీనివాసరెడ్డి నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసిన కోరిపల్లి కి మంత్రి బొక్కే ఇచ్చి శాలువాతో సత్కరించి పుట్టినరోజు శు భాకాంక్షలు చెప్పారు. ఆయురారోగ్యాలతో నూరేళ్లు జీవించాలని ఆశీర్వదించారు జీవితంలో ఉన్నత పదవులు అధిరోహించి ఉన్నత స్థానాన్నికి చేరుకోవాలని మంత్రి ఆకాంక్షించారు. మంత్రి ఆశీస్సులు ఎప్పుడూ తన పై ఉండాలని శ్రీనివాస్ కోరారు అందుకు మంత్రి నవ్వుతూ భుజం తట్టారు అనంతరం తంబూరు దయాకర్ రెడ్డి శ్రీనివాస్ తో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఉప కులాల జేఏసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గౌరవరపు డేవిడ్ రాజు తెలంగాణ మాదిగ హక్కుల రాష్ట్ర ఉపాధ్యక్షులు బడిశాల వెంకన్న దండోరా జిల్లా ప్రచార కార్యదర్శి కనకపుడి వీరస్వామి బుడగ జంగాల జిల్లా అధ్యక్షుడు జంగం ఆలేటి చినగంగు డక్కల సంఘం జిల్లా అధ్యక్షుడు అంతోని సురేష్ నాయకులు జంగం నగేష్ కొండపల్లి మధు వెంకన్న చెరుకుపల్లి భద్రయ్య గంగు చిన్న నరసయ్య ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరస్వామి కోటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# టీపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్రాయలనాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్.



ఖమ్మం: జూన్ 9, ( నగర నిజం బ్యూరో ):ఖమ్మం జిల్లా రఘునాథపాలెం లో గౌడ కమ్యూనిటి హాల్ శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారిని కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి,శాలువా కప్పి ఘనంగా సత్కరించారు..ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మి నారాయణ, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం,హాఫీజ్,జోన్నలగడ్డ రవి తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ కి బర్త్ డే శుభాకాంక్షలు చెప్పిన ప్రజాసంఘాల నేతలు - గౌరవరపు డేవిడ్ రాజు, పొడకంటి రాంబాబు



ఖమ్మం : జూన్ 9 ( నగర నిజం బ్యూరో ):డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం సామాజిక ఉద్యమ నాయకులు అదేవిధంగా ఎస్సీ బీసీ సంఘాల నాయకులు పూలే అంబేద్కర్ భవన్లో శ్రీనివాస్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు మొదటగా శ్రీనివాసుని నేతలు గౌరవరపు డేవిడ్ రాజు పొడకంటి రాంబాబులు పుష్పవతి అందించి పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు . అనంతరం శ్రీనివాస్ కేక్ కట్ చేసి పరస్పరం తినిపించుకున్నారు ఈ సందర్భంగా రాంబాబు డేవిడ్ రాజు లు మాట్లాడుతూ సామాజిక ఉద్యమకారుడుగా ఏబిసిడి ఉద్యమాలు సుదీర్ఘకాలం పనిచేసిన నేతగా ఉద్యమాలు నిర్వహించరని మూడున్నర దశాబ్దాల పాటు అనేక మెడికల్ క్యాంపులు పెట్టి పేద వాళ్లకు ఉచిత వైద్యం మందులు అందచేశారని ఈ సందర్భంగా నేతలు పేర్కొన్నారు శ్రీనివాస్ మాట్లాడుతూ నా జీవితంలో బడుగు బలహీన వర్గాలకు అంకితం అయిందని అనునిత్యం దళిత బహుజనుల సంక్షేమం కోసం పనిచేస్తానని అన్నారు రాబోవు కాలంలో అనేక ప్రజా ఉద్యమాలు నిర్వహించి దళితవాడలు గ్రామపంచాయతీలుగా ప్రభుత్వం ప్రకటించే వరకు ఉద్యమిస్తానని అన్ని వర్గాలను కలుపుకొని ఉద్యమిస్తానని తెలిపారు .


# పెళ్లిరోజు సందర్భంగా మదర్ థెరిస్సా సేవా సంస్థలో అన్నదాన కార్యక్రమం

- డాక్టర్ నారపోగు సుదర్శన్ (దంపతులు ) జిల్లా ఆర్ఎంపీ డాక్టర్ల అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్.



ఖమ్మం : జూన్ 9, ( నగర నిజం బ్యూరో ):నగరంలోని మామిళ్ళగూడెంలో గల మదర్ థెరిస్సా సేవా సంస్థ అనాధ ఆశ్రమంలో డాక్టర్ నారపోగు సుదర్శన్ దంపతుల పెళ్లిరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం జరిగిన ది. ఆశ్రమ నిర్వాహకులు కొర్లపాటి ప్రకాష్ రావు ని సంప్రదించగా ఈ కార్యక్రమానికి సంబంధించి కావలసిన అన్ని ఏర్పాట్లు చేసి అన్ని విధాల సహకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుదర్శన్ దంపతులు విద్యార్థులతో మమేకమై తన స్వహస్తాలతో అనాధ బాలలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా అనాధ బాలలు ఆశ్రమ నిర్వాహకులు డాక్టర్ నారపోగు సుదర్శన్ దంపతులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆశీస్సులను డాక్టర్ నారపోగు సుదర్శన్ దంపతులు తీసుకున్నారు.

# కాచిగూడ రైల్వే స్టేషన్ ముందు లైటింగ్ సిస్టమ్ ప్రారంభించిన కిషన్ రెడ్డి



హైద్రాబాద్ జూన్ 9 (నగర నిజం న్యూస్) రోనాల్డ్ సిల్వెన్ కంపెనీ ఆధ్వర్యంలో కాచిగూడ రైల్వే స్టేషన్ ముందు భాగంలోప్రకాశవంతమైన లైటింగ్ సిస్టమ్ సోమవారం సాయంత్రం కేంద్రమంత్రి జి . కిషన్ రెడ్డిప్రారంభించారు.రోనాల్డ్ సిల్వెన్ మేనేజింగ్ డైరెక్టర్ డి. సౌజాపర్యవేక్షణలో అద్భుతమైన లైటింగ్ ఏర్పరిచారు. కంపెనీ నిర్వాహకులు సిద్ధ రుదా దగ్గరుండి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.ఈ లైటింగ్ వ్యవస్థ చూసిన ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి
- ప్రజావాణికి మొత్తం 64 ఫిర్యాదులు



ఇబ్రహీంపట్నం, జూన్ 9 ( నగరనిజం ) : ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (64) ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ- 24, ఇతర శాఖలకు - 40, మొత్తం 64 దరఖస్తులు అందాయనీ పేర్కొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి జిల్లా అధికారులతో మాట్లాడుతూ.. పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి పాఠశాలల్లో, హాస్టల్స్, సంక్షేమ వసతి గృహాలలో ఉండే విద్యార్థినీ, విద్యార్థులకు పుస్తకాలు, నోట్ బుక్స్, స్కూల్ యూనిఫామ్స్ అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. పాఠశాలలు, హాస్టల్స్ పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, మౌలిక సదుపాయాలు వెంటనే కల్పించాలన్నారు. చిన్నచిన్న సమస్యలు ఉంటే పరిష్కరించాలని, ఆవరణలలో పరిశుభ్రత, పచ్చదనం ఉండాలని, తాగునీటి వసతి వంటి సదుపాయాలు వెంటనే చేపట్టాలని సంబంధిత అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నగరనిజం www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

10 మంగళవారం,జూన్,2025

# మొక్కలు నాటిన తూప్రాన్ బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు - పిట్ల పొచయ్య ముదిరాజ్



మెదక్ బ్యూరో/నగర నిజం: తూప్రాన్: మన దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ వికసిత్ భారత్ అమృతకాలం సేవ,సుపరిపాలన పేదల సంక్షేమానికి 11 ఏళ్ల సందర్భంగా తూప్రాన్ మండలం లో భారతీయ జనతా పార్టీ తూప్రాన్ మండల అధ్యక్షులు పిట్ల పోచయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో బీజేపీ మండల కమిటీ పదాధికారుల సమావేశం నిర్వహించడం జరిగింది అనంతరం కిష్టాపూర్ గ్రామంలో మొక్కలు నాటారు ఈ కార్యక్రమం లో పిట్ల శేఖర్ ముదిరాజ్, గ్రామ అధ్యక్షులు కర్ణాకర్,మండల నాయకులు నాగరాజు గౌడ్,తొంట సతీష్,ఆడెపు శేఖర్,నవీన్,చింటూ,శ్రవణ్, తరుణ్, భాను,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి కార్యక్రమం







కొండపాక మండలం, జూన్ ,9,(నగర నిజం): సిరిసినగండ్ల గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సమస్యలు పరిష్కరించడానికి నేరుగా ప్రజల్లోకి వచ్చి ప్రజల సమస్యలను ప్రజా ప్రభుత్వం పెద్ద ఎత్తున దరఖాస్తు స్వీకరించడం జరిగింది.రైతుల సమస్యలను అతి తొందరలో పరిష్కరించడం జరుగుతుందని అధికారులు హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కొండపాక మండల్ కొత్తగా వచ్చిన ఎర్రోళ్ల శ్యామ్ ఎమ్మార్వో కి కొండపాక మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల బాబు శాలువాతో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ ఎండి ఆరిఫ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెంది కర్ణాకర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గవ్వల కనకమల్లు, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వేముల నరేష్, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ దబ్బేట శేఖర్, తదితరులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది

# రాయపోల్, దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్లను సందర్శించిన గజ్వేల్ ఏసిపి కె.నరసింహులు

- అధికారులు సిబ్బంది సమిష్టిగా సమన్వయంతో విధులు నిర్వహించాలి
- ప్రజల సమస్యలు తీర్చడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండాలి
- మహిళల రక్షణకు పెద్దపీట వేయాలి
- ప్రతిరోజు ఉదయం సాయంత్రం విజాబుల్ పోలింగ్ విధులు నిర్వహించాలి
- ఫిర్యాదిదారులతో మర్యాదగా మాట్లాడి వారి సమస్యను పరిష్కరించాలి
- గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రత్యేక నిఘా ఉంచాలి
- సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి






రాయపోల్ మండలం, జూన్,9,(నగర నిజం): పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలు మరియు వివిధ నేరాలలో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించారువర్టికల్ వారిగా విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా గజ్వేల్ ఏసిపి మాట్లాడుతు ఫిర్యాదిదారులతో మర్యాదగా మాట్లాడాలని తెలిపారు, పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి దరఖాస్తు దారునితో మాట్లాడి సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయాలని తెలిపారు, అధికారులు సిబ్బంది సమిష్టిగా సమన్వయంతో విధులు నిర్వహించాలి.ప్రజల సమస్యలు తీర్చడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండాలి, మహిళల రక్షణకు పెద్దపీట వేయాలి సూచించారు. సీజ్ చేసిన వాహనాలను సంబంధిత వాహన యజమానులకు సాధ్యమైనంత త్వరగా అందజేయాలని సూచించారు. విపిఓ వ్యవస్థను మెరుగుపరచాలని వారంలో రెండు మూడు సార్లు గ్రామాలను సందర్శించాలని సిబ్బందికి అధికారులకు సూచించారు. ప్రతి కేసులో పారదర్శకంగా పరిశోధన కొనసాగాలని తెలిపారు. కేడీలు, డిసీలు సస్పెక్ట్ లు రౌడీలపై మరింత నిఘా ఉంచాలని తెలిపారు, అధికారులు సిబ్బంది విధి నిర్వహణలో అలసత్వం వహించవద్దని తెలిపారు,రోడ్డు ప్రమాదాలను నివారణ గురించి ప్రతిరోజు ఉదయం సాయంత్రం వాహనాల తనిఖీ నిర్వహించి హెల్మెట్ సీట్ బెల్ట్ డ్రైవింగ్ లైసెన్స్ రిజిస్ట్రేషన్ డాకుమెంట్స్ ఇన్సూరెన్స్ తదితర అంశాలపై వాహనదారులకు అవగాహన కల్పించాలని తెలిపారు. గ్రామాలను సందర్శించినప్పుడు గ్రామాలలో ఏం జరుగుతుంది ఏం జరగబోతుందని ముందస్తు సమాచారం సేకరించాలని తెలిపారు. ప్రోయాక్టివ్ పోలీసింగ్ విధులు నిర్వహించాలన్నారు.సైబర్ నేరాలు, తదితర అంశాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు, ఇసుక, పిడిఎస్ రైస్, గంజాయి ఇతర మత్తు పదార్థాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. గ్రామాలను సందర్శించినప్పుడు గంజాయి ఇతర మత్తు పదార్థాలు బెట్టింగ్ సైబర్ నేరాల గురించి ప్రజలకు యువతి యువకులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తొగుట సిఐ లతీఫ్, రాయపోల్ ఎస్ఐ రఘుపతి, దౌల్తాబాద్ ఎస్ఐ ప్రేమ్ దీప్, రెండు పోలీస్ స్టేషన్లో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాదు శ్రీను కుటుంబానికి ఆర్థిక సాయం



ఇబ్రహీంపట్నం, జూన్ 9 ( నగరనిజం ) : ఆదిభట్ల మున్సిపాలిటీలో నల్లగొండ జిల్లాకు చెందిన మాధు శ్రీను గీత కార్మికుడు ఉపాధి కోసం వలస వచ్చాడు. సొంత గ్రామంలో ఉపాధి లేక ఆదిభట్లలో కులవృత్తిని నమ్ముకొని జీవనం సాగించేవాడు. రోజువారి క్రమంలో అతను తాటిచెట్టు ఎక్కుతుండగా కాలు జారీ కిందపడడంతో కాలు విరిగిపోయింది. దాంతో కుటుంభ పోషణ ఆర్థికంగా భారంగా మారింది. కేజీకేఎస్ రాష్ట్ర కార్యదర్శి చౌగని సీతారాముల ద్వారా విషయం తెలుసుకున్న కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా కానా సభ్యులు మాదు శ్రీను కుటుంబానికి రూ.10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం కుటుంబ సభ్యులు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ గౌడ్, పల్లె నవీన్ గౌడ్, ప్రకాష్ గౌడ్, శేఖర్ గౌడ్, పల్లె సత్తయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

- మంత్రివర్గంలో మల్ రెడ్డి రంగారెడ్డికి స్థానం కల్పించాల్సిందే
- మంత్రి పదవి కేటాయించి జిల్లా ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలి
- కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు యంజాల పరమేశ్వరి సంజీవ



ఇబ్రహీంపట్నం, జూన్ 9 ( నగరనిజం) : ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇచ్చి తీరాల్సిందేనని పెద్ద అంబర్పేట్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు యంజాల పరమేశ్వరి సంజీవ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం వారు ఒక ప్రకటనలో మాట్లాడుతూ... సుదీర్ఘకాలంగా కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం పనిచేసిన నాయకుడు మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. పదేళ్ళ బీఆర్ఎస్ హయాంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి కేటాయించాలన్నారు. హైదరాబాద్ నగరానికి కూత వేటు దూరంలో ఉన్నా అభివృద్ధికి మాత్రం ఈ ప్రాంతం ఆమడ దూరంలో ఉందని వాపోయారు. రాష్ట్ర ఏర్పాటు అనంతరం గత పదేళ్లలో నియోజకవర్గం అభివృద్ధికి పాలకులు చొరవచూపకపోవడం సిగ్గు చేటన్నారు. ఇబ్రహీంపట్నం అభివృద్ధి కేవలం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డితోనే సాధ్యమని, ఆయన పట్ల విశ్వాసంతో నియోజకవర్గ ప్రజలు భారీ మెజారిటీతో విజయాన్ని కట్టబెట్టారని గుర్తు చేశారు. అపార అనుభవం కలిగిన వ్యక్తి మల్ రెడ్డి రంగారెడ్డి అని అన్నారు. కాంగ్రెస్ అధిష్టానం దీనిని గుర్తించి వెంటనే మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా నుండి మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి కేటాయించి జిల్లా ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని కోరారు. కాంగ్రెస్ అధిష్ఠానం ఆలోచించి మల్ రెడ్డికి మంత్రిగా అవకాశం కల్పించి ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని అధిష్ఠానాన్ని కోరారు. ఎంతో అనుభవం కలిగిన ఎమ్మెల్యే మల్ రెడ్డికి మంత్రివర్గంలో స్థానం కల్పిస్తే అభివృద్ధి, యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయన్నారు. గతంలో రెండు పర్యాయాలుగా ఎమ్మెల్యేగా పనిచేశారని గుర్తు చేశారు. మంత్రి పదవి కేటాహిస్తే రానున్న మున్సిపల్, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించే సత్తాగల నాయకుడు మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. మంత్రి వర్గంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి తప్పకుండా చోటు దక్కతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

- డీఎస్సీ నిర్వహించి ఖాళీలు భర్తీ చేయాలి
- కొత్త పాఠశాలల ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేయాలి
- ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షులు పర్వత రెడ్డి
- ఎస్టీయూ జిల్లా ద్వితీయ కార్యవర్గ సమావేశం



ఇబ్రహీంపట్నం, జూన్ 9 ( నగరనిజం ) : ఒకవైపు బడిబాట కార్యక్రమంలో విద్యార్థులను విస్తృతంగా నమోదు చేయాలని చెబుతున్న ప్రభుత్వం ఇంకోవైపు ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని ఉత్తర్వులు ఇవ్వడం సమంజసం కాదని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్టియు) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పర్వతరెడ్డి అన్నారు. సోమవారం కాచిగూడ జిల్లా కార్యాలయంలో జరిగిన ఎస్టియు రంగారెడ్డి జిల్లా ద్వితీయ కార్యవర్గ సమావేశంలో ఉపాధ్యాయులను ఉద్దేశించి వారు మాట్లాడారు... ఈ విద్యాసంవత్సరం విద్యార్థుల సంఖ్య తెలియకుండానే ఆగమేగాలపై సర్దుబాటు చేయాలని అనడం సరికాదని వారు తెలిపారు. ఖాళీలను సర్దుబాటు ద్వారా నింపడం వలన తల్లిదండ్రులకు బడిపై నమ్మకం ఎలా కలుగుతుందని వారు ప్రశ్నించారు. డీఎస్సీ నిర్వహించి ఖాళీలు భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సదానందం గౌడ్ మాట్లాడుతూ... సంవత్సరాలుగా పేరుకు పోయిన ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలని కోరారు. విద్యార్థులు లేరనే సాకుతో పాఠశాలల మూసివేత దిశగా ఆలోచిస్తున్న ప్రభుత్వం పెరుగుతున్న జనాభా, నూతన కాలనీలకు అనుగుణంగా కొత్త పాఠశాలల ఏర్పాటుకు ఆలోచన చేయకపోవడం శోచనీయం అని అన్నారు. ఎంఈఓలను, డీఈఓలను పూర్తి స్థాయిలో నియమించాలని, ఉన్నత పాఠశాలలన్నిటికి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల పోస్ట్ లు మంజూరు చేయాలని వారు అన్నారు. కార్యక్రమానికి రామకృష్ణారెడ్డి అధ్యక్షత వహించగా, ప్రధాన కార్యదర్శి సత్తు పాండురంగారెడ్డి కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. అనంతరం సంఘ 79వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సీనియర్ కార్యకర్తలు బ్రహ్మాచారి, మల్లారెడ్డి, పున్న గణేష్, పురుషోత్తం రెడ్డి, రమాదేవి, యాదయ్య తదితరులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్టిఎఫ్ నాయకులు పరమేష, వీరమణి, ఎస్టీయూ రాష్ట్ర నాయకులు సుధాకర్, కృష్ణారెడ్డి, శ్రీనివాస్ రావు, భార్గవి, శంకర్ మాతంగి, గజేందర్ వివిధ మండలాల అధ్యక్ష,కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ బీరప్ప స్వామి దయతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి
- వైభవంగా తమ్మలోనిగూడలో బీరప్ప కళ్యాణ ఉత్సవాలు



**ఇబ్రహీంపట్నం, జూన్ 9 ( నగరనిజం ) : శ్రీ శ్రీ కామరాతి బీరప్ప స్వామి దయతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. సోమవారం యాచారం మండల పరిధిలోని తమ్మలోనిగూడ గ్రామంలో నిర్వహించిన శ్రీ శ్రీ కామరాతి బీరప్ప స్వామి కళ్యాణ ఉత్సవాల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... శ్రీ బీరప్ప స్వామి దయతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురవాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని రైతులంతా బాగుండాలని ఆ బీరప్ప స్వామిని వేడుకున్నట్లు పేర్కొన్నారు. బీరప్ప జాతరతో గ్రామానికి ఆధ్యాత్మికత సంచరించాలని ఆకాంక్షించారు. శ్రీ బీరప్ప ఉత్సవాల్లో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, పెద్దలు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, తదితరులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేశ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ కాలె సంతోషమల్లేశ్, సొసైటీ చైర్మన్ తోటిరెడ్డి రాజేందర్ రెడ్డి, మండల బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి పాశ్చ భాష, మంచాల మండల పార్టీ అధ్యక్షుడు చీరాల రమేష్, సొసైటీ వైస్ చైర్మన్ యాదయ్య, డైరెక్టర్లు అయిలయ్య, స్వరూప, నరేందర్, శంకర్ నాయక్, వెంకటేశ్, నాయకులు యాదయ్య గౌడ్, సత్యపాల్, మహ్మద్ ఖాజా, కాలె గణేశ్, శివ, నాగరాజు, కందుకూరి సాయి, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.**

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# కొమ్ము సరోజ కుటుంబానికి అండగా ఉంటాం

- బీఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి
- మృతురాలి కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయం



ఇబ్రహీంపట్నం, జూన్ 9 ( నగరనిజం ) : మృతి చెందిన కొమ్ము సరోజ కుటుంబానికి అండగా ఉంటామని బీఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి అన్నారు. యాచారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామానికి చెందిన కొమ్ము సరోజ అనారోగ్యంతో మృతి చెందింది. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న బీఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శేఖర్ రెడ్డి సోమవారం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ట్రస్ట్ తరఫున రూ.10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... కొమ్ము సరోజ మృతి చెందడం అత్యంత బాధాకరమని అన్నారు. ఆమె మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆపదలో ఉన్నవారిని ఆదుకునేందుకు తమ వంతుగా కృషి చేస్తామని చెప్పారు. కష్టాల్లో ఉన్న కుటుంబాలకు చేయూత నివ్వడంలో ఎంతో సంతృప్తి ఉంటుందన్నారు. పేదరికంలో పుట్టిన కుటుంబాలకు బీఎన్ఆర్ ట్రస్ట్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. సరోజ కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని వేడుకున్నారు.మృతురాలి సరోజ కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా కల్పించారు. అనంతరం కుటుంబ సభ్యులు శేఖర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ముచ్చర్ల వెంకటరమణ, అంజయ్య, సుధాకర్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇచ్చి తీరాల్సిందే..

- మంత్రివర్గంలో మల్ రెడ్డి రంగారెడ్డికి స్థానం కల్పించాల్సిందే
- సుధీర్ఘకాలంగా పార్టీ పటిష్టత కోసం పనిచేసిన నాయకుడు మల్ రెడ్డి రంగారెడ్డి
- మంత్రి పదవి కేటాయించి రంగారెడ్డి జిల్లా ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలి
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బిలకంటి శేఖర్ రెడ్డి డిమాండ్



ఇబ్రహీంపట్నం, జూన్ 9 ( నగరనిజం) : ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇచ్చి తీరాల్సిందేనని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బిలకంటి శేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... సుధీర్ఘకాలంగా కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం పనిచేసిన నాయకుడు మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. పదేళ్ళ బీఆర్ఎస్ హయాంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి కేటాయించాలన్నారు. హైదరాబాద్ నగరానికి కూత వేటు దూరంలో ఉన్నా అభివృద్ధికి మాత్రం ఈ ప్రాంతం ఆమడ దూరంలో ఉందని వాపోయారు. రాష్ట్ర ఏర్పాటు అనంతరం గత పదేళ్లలో నియోజకవర్గం అభివృద్ధికి పాలకులు చొరవచూపకపోవడం సిగ్గు చేటన్నారు. ఇబ్రహీంపట్నం అభివృద్ధి కేవలం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డితోనే సాధ్యమని, ఆయన పట్ల విశ్వాసంతో నియోజకవర్గ ప్రజలు భారీ మెజారిటీతో విజయాన్ని కట్టబెట్టారని గుర్తు చేశారు. అపార అనుభవం కలిగిన వ్యక్తి మల్ రెడ్డి రంగారెడ్డి అని అన్నారు. కాంగ్రెస్ అధిష్టానం దీనిని గుర్తించి వెంటనే మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా నుండి మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి కేటాయించి జిల్లా ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని కోరారు. కాంగ్రెస్ అధిష్ఠానం ఆలోచించి మల్ రెడ్డికి మంత్రిగా అవకాశం కల్పించి ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని అధిష్ఠానాన్ని కోరారు. ఎంతో అనుభవం కలిగిన ఎమ్మెల్యే మల్ రెడ్డికి మంత్రివర్గంలో స్థానం కల్పిస్తే అభివృద్ధి, యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయన్నారు. గతంలో రెండు పర్యాయాలుగా ఎమ్మెల్యేగా పనిచేశారని గుర్తు చేశారు. మంత్రి పదవి కేటాహిస్తే రానున్న మున్సిపల్, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించే సత్తాగల నాయకుడు మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. మంత్రి వర్గంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి తప్పకుండా చోటు దక్కతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. త్వరలో ఈ అంశంపై అటు ఢిల్లీ పెద్దలను, ఇటు రాష్ట్ర నాయకులను కలుస్తామని ఆయన తెలిపారు.

# వ్యవసాయంలో రసాయనాలు తగ్గించాలి

- అధిక దిగుబడి వచ్చే పంటలు పండించాలి
- వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాస్



ఇబ్రహీంపట్నం, జూన్ 9 ( నగరనిజం ) : తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి వచ్చే పంటలు పండించాలని వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. సోమవారం యాచారం మండల పరిధిలోని నజ్దిక్ సింగారం, మొండిగౌరెల్లి గ్రామాల్లో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... శాస్త్రీయ పద్ధతుల్లో వ్యవసాయం చేయాలన్నారు. వ్యవసాయంలో రసాయనాలు తగ్గించాలని తెలిపారు. పంటల సాగులో సరైన చర్యలు పాటించి అధిక దిగుబడులు సాధించాలన్నారు. యూరియా వాడకం తగ్గించడం వల్ల నేల తల్లి ఆరోగ్యానికి కాపాడవచ్చని తెలిపారు. పంట మార్పిడి పాటించి, సుస్థిర ఆశయాన్ని పొందాలని సూచించారు. నీటి వినియోగాన్ని తగ్గించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రవినాథ్, పీఏసీఎస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, శాస్త్రవేత్తలు కిరణ్ కుమార్, రాజేశ్వర్, సునీత, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ' మంత్రివర్గంలో దళితులకు పెద్దపీట '

- గడ్డం వివేక్ కు మంత్రివర్గంలో చోటు కల్పించడం హర్షణీయం
- ఇబ్రహీంపట్నం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ భర్తాకి జగన్
- ఇబ్రహీంపట్నంలో దళిత నాయకుల సంబురాలు



ఇబ్రహీంపట్నం, జూన్ 9 ( నగరనిజం ) : చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామికి మంత్రివర్గంలో చోటు కల్పించడం హర్షనీయమని ఇబ్రహీంపట్నం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ భర్థాకి జగన్ అన్నారు. గడ్డం వివేక్ వెంకటస్వామికి మంత్రివర్గంలో చోటు ఇవ్వడంతో హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం ఇబ్రహీంపట్నంలోని అంబేద్కర్ చౌరస్తాలో దళిత ఉద్యోగుల సంఘం, అంబేద్కర్ సేవ సంఘం అద్వర్యంలో సంబరాలు నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసిన అనంతరం, బాణసంచా కాల్చి స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా ఉద్యోగుల సంఘం నాయకుడు భర్తాకి కరుణాకర్ మాట్లాడుతూ... వివేక్ కు మంత్రి పదవి ఇవ్వడంతో సామాజిక న్యాయం జరిగిందన్నారు. దళితుల అభ్యున్నతి కోసం నిరంతరం పోరాడుతున్న నాయకుడికి సమున్నత న్యాయం చేశారన్నారు. రాష్ట్ర ప్రజల కోసం మరింతగా పనిచేసేందుకు అవకాశం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ధన్యవాదాలు తెలిపారు. మహానాడు జిల్లా నాయకుడు, మాజీ కౌన్సిలర్ భర్తాకి జగన్ మాట్లాడుతూ... దళితజాతి ముద్దు బిడ్డ వివేక్ వెంకటస్వామికి సముచితమైన స్థానం కాంగ్రెస్ కల్పించిందని, ప్రజలకు మరింత సేవ చేసేందుకు, అంకితభావంతో పనిచేసేందుకు అవకాశాన్ని ఇచ్చారన్నారు. దళితులకు మంత్రివర్గంలో పెద్దపీట వేయడం ఎంతో గర్వకారణమని తెలిపారు. అదే విధంగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇచ్చి రంగారెడ్డి జిల్లాకు న్యాయం చెయ్యాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సేవా సంఘం అధ్యక్షుడు బండి నర్సింగ్ రావ్, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు బండి మహేష్, కొరివి రవి, యాలాల శ్రవన్, నూకలు ఆనంద్, లకుమాళ్ళ కిరణ్, కాంగ్రెస్ నాయకులు యాంజల లక్ష్మయ్య, దాసరి మురళి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇచ్చి తీరాల్సిందే..

- మంత్రివర్గంలో మల్ రెడ్డి రంగారెడ్డికి స్థానం కల్పించాల్సిందే
- సుధీర్ఘకాలంగా పార్టీ పటిష్టత కోసం పనిచేసిన నాయకుడు మల్ రెడ్డి రంగారెడ్డి
- మంత్రి పదవి కేటాయించి రంగారెడ్డి జిల్లా ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలి
- టీపీసీసీ సభ్యులు, కాంగ్రెస్ సీనియర్ నేత కాకుమాను సునీల్ డిమాండ్



ఇబ్రహీంపట్నం, జూన్ 9 ( నగరనిజం) : ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇచ్చి తీరాల్సిందేనని టీపీసీసీ సభ్యులు కాకుమాను సునీల్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... సుధీర్ఘకాలంగా కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం పనిచేసిన నాయకుడు మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. పదేళ్ళ బీఆర్ఎస్ హయాంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి కేటాయించాలన్నారు. హైదరాబాద్ నగరానికి కూత వేటు దూరంలో ఉన్నా అభివృద్ధికి మాత్రం ఈ ప్రాంతం ఆమడ దూరంలో ఉందని వాపోయారు. రాష్ట్ర ఏర్పాటు అనంతరం గత పదేళ్లలో నియోజకవర్గం అభివృద్ధికి పాలకులు చొరవచూపకపోవడం సిగ్గు చేటన్నారు. ఇబ్రహీంపట్నం అభివృద్ధి కేవలం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డితోనే సాధ్యమని, ఆయన పట్ల విశ్వాసంతో నియోజకవర్గ ప్రజలు భారీ మెజారిటీతో విజయాన్ని కట్టబెట్టారని గుర్తు చేశారు. అపార అనుభవం కలిగిన వ్యక్తి మల్ రెడ్డి రంగారెడ్డి అని అన్నారు. కాంగ్రెస్ అధిష్టానం దీనిని గుర్తించి వెంటనే మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా నుండి మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి కేటాయించి జిల్లా ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని కోరారు. కాంగ్రెస్ అధిష్ఠానం ఆలోచించి మల్ రెడ్డికి మంత్రిగా అవకాశం కల్పించి ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని అధిష్ఠానాన్ని కోరారు. ఎంతో అనుభవం కలిగిన ఎమ్మెల్యే మల్ రెడ్డికి మంత్రివర్గంలో స్థానం కల్పిస్తే అభివృద్ధి, యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయన్నారు. గతంలో రెండు పర్యాయాలుగా ఎమ్మెల్యేగా పనిచేశారని గుర్తు చేశారు. మంత్రి పదవి కేటాహిస్తే రానున్న మున్సిపల్, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించే సత్తాగల నాయకుడు మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. మంత్రి వర్గంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి తప్పకుండా చోటు దక్కతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. త్వరలో ఈ అంశంపై అటు ఢిల్లీ పెద్దలను, ఇటు రాష్ట్ర నాయకులను కలుస్తామని ఆయన తెలిపారు.

# భారతదేశ ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయమే వెన్నెముక

- వ్యవసాయ రంగానికి ప్రధాని నరేంద్ర మోడీ అధిక ప్రాధాన్యత
- కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్





ఇబ్రహీంపట్నం, జూన్ 9 ( నగరనిజం ) : భారతదేశ వ్యవసాయాన్ని బలోపేతం చేయడమే ప్రధాన లక్ష్యమని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయమే వెన్నెముక అన్నారు. మే 29 నుండి జూన్ 12 వరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న క్షిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం బొంగులూర్ కళ్లెం జంగారెడ్డి గార్డెన్ లో నిర్వహించిన సభలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ఆయన పాల్గొన్నారు. అనంతరం రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు... భారత వ్యవసాయాన్ని బలోపేతం చేయడం కోసమే శాస్త్రవేత్తలు పరిశోధనలు రైతన్న వ్యవసాయ క్షేత్రం ముంగిటకు తెచ్చామన్నారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయమే వెన్నెముక అన్నారు. అందుకు ప్రధాని నరేంద్ర మోడీ వ్యవసాయానికి అధిక ప్రాధాన్యతను ఇస్తున్నారన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. వ్యవసాయాన్ని ప్రోత్సహించడం కోసం వివిధ అంశాలలో ముందుకు పోతున్నట్లు చెప్పారు. రైతన్నలు బాగుండాలనేదే తమ ధ్యేయమన్నారు. రైతు ఆదాయం రెట్టింపు చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ... రైతుల సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి ముందుకు పోతున్నట్లు తెలిపారు. ఏకకాలంలో రూ.35 వేల కోట్లు రుణమాఫీ చేసిన ఘనత కేవలం సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికే దక్కిందన్నారు. రైతు సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయమన్నారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజు భూపాల్ గౌడ్, మాజీ అధ్యక్షులు నర్సింహా రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు బోసుపల్లి ప్రతాప్, నోముల దయానంద్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# 'పేదోడి సొంతింటి కల సాకారం'

- ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు మేలు
- పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్లు
- ఇందిరమ్మ ఇండ్లతో పేద ప్రజల జీవితాల్లో వెలుగులు
- తుర్కయంజాల్ మున్సిపల్ తాజా మాజీ కౌన్సిలర్ మర్రి మాధవి మహేందర్ రెడ్డి




ఇబ్రహీంపట్నం, జూన్ 9 ( నగరనిజం ) : పేదోడి సొంతింటి కల కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని,ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు మేలు చేకూరుతుందని తుర్కయంజాల్ మున్సిపల్ తాజా మాజీ కౌన్సిలర్ మర్రి మాధవి మహేందర్ రెడ్డి అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వారు వివరించారు. ఈ సందర్భంగా సోమవారం వారు ఒక ప్రకటనలో మాట్లాడుతూ... ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయని, మరో వెయ్యి ఇళ్లు అదనంగా ఇచ్చేందుకు ఎమ్మెల్యే ప్రత్యేక కృషి చేస్తున్నారని తెలిపారు. రాజకీయ పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లు అంధించడం జరుగుతుందని తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్య వైఖరీ కారణంగా అభివృద్ధి పూర్తిగా వెనకబడిపోయిందని, ప్రజా సమస్యలను గాలికి వదిలేశారని వివరించారు. గత పదేళ్ళలో ఏ ఒక్కరికీ ఇల్లు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు, ఉచిత విద్యుత్, సబ్సిడిపై వంటగ్యాస్ వంటి అనేక పథకాలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకునప్పటికి ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు పోతున్నట్లు చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలన్నదే కాంగ్రెస్ యొక్క లక్ష్యమని అన్నారు. పేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పేద ప్రజల కోసం అనునిత్యం శ్రమిస్తున్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్ఠానాన్ని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలంతా అండగా నిలవాలని కోరారు. ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమన్నారు.

# 118 అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోస్ట్‌లకు త్వరలో నోటిఫికేషన్...

- జీ ఓ విడుదల చేసిన ప్రభుత్వం..
- సంబంధిత శాఖకు ఆదేశాలు జారీ...
- హర్షం వ్యక్తం చేసిన పిటిషనర్...బొడ్డుపల్లి శ్రీనివాస్





4. The administrative department and the Head of Department concerned shall furnish details of all vacant posts authorized in this order, including the local cadre wise / roster points and qualifications, etc., to the recruiting agency immediately under intimation to Finance Department. The Department shall issue necessary amendments to their service rules/Byelaws/Government Orders changing the existing recruitment procedure/recruiting agency wherever necessary.

5. The provisions as to the recruitment agency, if any specified in the special rules, may be suitably amended by the administrative departments in accordance with this order, wherever necessary.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

SANDEEP KUMAR SULTANIA
PRINCIPAL SECRETARY TO GOVERNMENT

//FORWARDED::BY ORDER//
SECTION OFFICER

Annexure
(to G.O.Ms.No.77, Finance (HRM.VII) Department, dated:09.06.2025)

| S.No. | Name of the Post | Number of Posts Permitted |
|---|---|---|
| 1 | 2 | 3 |
| 1 | Assistant Public Prosecutor | 118 |
| | Total: | 118 |

GOVERNMENT OF TELANGANA
ABSTRACT

Public Services - Recruitment - Home (Courts.A) Department - Permission for filling-up of one hundred and eighteen (118) Assistant Public Prosecutor vacant posts under the administrative control of Director of Prosecutions, Hyderabad, by the way of Direct Recruitment through Telangana State Police Recruitment Board, Hyderabad - Accorded - Orders - Issued.

FINANCE (HRM.VII) DEPARTMENT

G.O.Ms.No.77 Dated:09th June, 2025.
Read the following:-

1. G.O.Ms.No.275, Finance & Planning (FW.SMPC) Department, dated:14.12.1995.
2. From the Director of Prosecutions (FAC) Telangana, Hyderabad, Letter No.152/B2/2025, dated:06.02.2025.
3. Home (Courts.A1) Department, U.O.No.2030/Courts.A1/225, dated:06.06.2025.

&&&

ORDER:

Government have reviewed the Direct Recruitment vacancy position in Director of Prosecutions, Hyderabad. After due examination of the proposals furnished by the Departments in this regard, the actual requirement of personnel with reference to the activities and needs of the Department and the overall financial implication, Government hereby accord permission for filling-up of one hundred and eighteen (118) Assistant Public Prosecutor vacant posts, as shown in the Appendix to this order, under the administrative control of Director of Prosecutions, Hyderabad by the way of Direct Recruitment through Telangana State Police Recruitment Board, Hyderabad.

2. The Telangana Police Recruitment Board, Hyderabad shall take the necessary steps for direct recruitment to the vacant posts permitted to be filled up in this order, by obtaining the requisite details, such as local cadre-wise vacancy position, roster points, qualifications, etc., from the concerned authorities

3. The Telangana Police Recruitment Board Hyderabad shall issue the notification and schedule for recruitment expeditiously.

హైదరాబాద్:జూన్ 9 (నగరనిజం) : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా న్యాయ శాఖలో ఖాళీగా ఉన్న 118 అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోస్ట్ లకు త్వరలో నోటిఫికేషన్ వేసి రిక్రూట్ మెంట్ కోసం షెడ్యూల్ ఖరారు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంబంధింత శాఖకు ఆదేశాలు జారీ చేస్తూ సోమవారం రోజు జీ ఓ ను విడుదల చేయటం జరిగింది,ఈ రిక్రూట్ మెంట్ ద్వారా గత కొద్ది సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న కేస్ లు త్వరితగతిగా పరిష్కారం అయ్యే అవకాశం ఉందని,రాబోయే రోజుల్లో న్యాయం కోసం వచ్చే సామాన్య ప్రజలకు తక్కువ సమయం లో పరిష్కారం జరగనుంది,ఇదే విషయం పై కొద్దిరోజుల క్రితం హైదరాబాద్ కి చెందిన బొడ్డుపల్లి శ్రీనివాస్ అనే వ్యక్తి హై కోర్టు లో పిల్ దాఖలు చేయటం జరిగింది(WP ,PILL, 11/2025), అయితే తాను వేసిన పిల్ పెండింగ్ లో ఉండి ఆర్డర్ వచ్చే సమయం లోపే ప్రభుత్వం నుండి ఈ జీ ఓ విడుదల అవ్వడం తో పిటిషనర్ బిడ్డుపల్లి శ్రీనివాస్, అతని న్యాయవాదులు బార్ కౌన్సిల్ మెంబర్ జి . జితేందర్ రెడ్డి,దాసరి రాజేష్ లు హర్షం వ్యక్తం చేయటం జరిగింది.

# చిన్న రావిరాలలో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు"






చిన్నరావిరాల, జూన్ 10, (నగరనిజం):వానాకాలం సాగుకు అన్నదాతలు సమయానుగుణంగా సిద్ధమవడానికి వ్యవసాయ శాఖ కార్యచరణ రూపొందించింది. ఇందులో భాగంగా "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమాన్ని చిన్న రావిరాల గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు.ఈ అవగాహన కార్యక్రమాన్ని ఆచార్య జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త డా. పి. రాజనీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. రైతులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా:తక్కువ యూరియా వాడకం ద్వారా సాగు ఖర్చులు తగ్గించుకోవడం,అవసరమైన స్థాయిలో మాత్రమే రసాయనాలు వినియోగించి నేల తల్లి ఆరోగ్యాన్ని కాపాడటం,రసీదులను భద్రంగా ఉంచుకోవడం వల్ల కష్టకాలంలో నష్టపరిహారం పొందే వీలుండటం, సాగు నీటిని ఆదా చేసి భవిష్యత తరాలకూ అందించగలగడం,పంట మార్పిడి పాటించి స్థిర ఆదాయం పొందడం, చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడడం అనే అంశాలపై రైతులకు స్పష్టత ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రైతు నమోదు ప్రక్రియపై కూడా అధికారులు వివరించారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా అందే పథకాల లబ్ధిని పొందేందుకు రైతులు తమ పట్టా పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, ఆధార్‌కు లింకైన మొబైల్ నంబర్‌తో కలిసి వచ్చి స్థానిక వ్యవసాయ శాఖ అధికారులను కలుసుకోవాలని తెలిపారు.కార్యక్రమంలో శాస్త్రవేత్త డా. ఐ. అరుణ శ్రీ, వ్యవసాయ శాఖ అధికారులు ఐ. పల్లవి, వ్యవసాయ విస్తరణ అధికారి ఎన్. రఘు పాల్గొన్నారు. రైతులుగా శ్రీధర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, ఎల్లా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో రైతులతో ముఖాముఖి

## కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్









రంగారెడ్డి, జూన్ 9, (నగర నిజం):విక్షిత్ కృషి సంకల్ప్ అభియాన్ సందర్భంగా కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలంగాణలో రైతులతో ముఖాముఖి కలిశారు. ఈరోజుతో అభియాన్ 12వ రోజును పూర్తి చేసుకుంది. మాంసన్‌పల్లిలోని రైతులతో ఆయన ప్రత్యక్షంగా మాట్లాడారు. అనంతరం ఇబ్రహింపట్నం నియోజకవర్గంలోని రామచంద్రగూడలో రైతు చౌపాల్ నిర్వహించగా, అనంతరం మంగళపల్లి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "రైతులు దేశ ఆర్థిక వ్యవస్థకు మద్దతి నెత్తురు, వ్యవసాయం దేశానికి ఆధార స్థంభం" అని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రభుత్వం శ్రద్ధగా కృషి చేస్తోందని, రైతుల ఐశ్వర్యమే తమ లక్ష్యమని చెప్పారు. "ప్రధాని మోదీ గారి మూడో పదవీకాలం ప్రారంభమైన ఏడాది పూర్తవుతున్న సందర్భంగా వారికి అభినందనలు తెలియజేస్తున్నాను" అని అన్నారు.రైతుల ఆదాయం పెంచేలా విభిన్న పంటలు, సమగ్ర సాగుపద్ధతులను చేపడుతున్న రైతులను ఆయన అభినందించారు. "ఒక రైతు పండించిన ప్రతి ఎకరా పంట నుండి ?3 లక్షల వరకు ఆదాయం లభిస్తోంది. ఇది మిగతా రైతులకు ప్రేరణగా నిలుస్తుంది" అని ఆయన వివరించారు.పంటల తగిన ధరలతోపాటు, పోషకాహారాన్ని అందించటం, నేల ఉత్పాదకతను కాపాడటం, భవిష్యత్తు తరాల కోసం స్థిరవ్యవసాయాన్ని ప్రోత్సహించటమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలని చెప్పారు. దేశంలో సగభాగం జనాభా జీవనాధారంగా వ్యవసాయాన్ని నమ్ముకుంటోందని, దేశ GDPలో 18 శాతం వ్యవసాయం నుండేనని వివరించారు.విక్షిత్ కృషి సంకల్ప్ అభియాన్ లక్ష్యంగా 16 వేల శాస్త్రవేత్తలతో కూడిన 2,170 బృందాలు గ్రామాల్లోని మట్టిని, వాతావరణాన్ని బట్టి సరైన పంటలు, పద్ధతులపై సూచనలు అందిస్తున్నాయని తెలిపారు. "రైతులే అసలు శాస్త్రవేత్తలు. వారి సమస్యలే శాస్త్రీయ పరిశోధనలకు ఆధారం కావాలి" అని అన్నారు.తెలంగాణలో తాటి నూనె సాగును ప్రోత్సహించేందుకు శాస్త్రీయ పరిశోధనలు చేయాలని విజ్ఞప్తి చేశారు. మిల్లెట్లకు (శ్రీ అన్న) అంతర్జాతీయ గుర్తింపు తేవడంలో హైదరాబాద్‌లోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రీసర్చ్ ప్రధాన పాత్ర పోషించనుందని విశ్వాసం వ్యక్తం చేశారు.టమాట, బంగాళాదుంప, ఉల్లిపాయ రైతులకు మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ ద్వారా కేంద్ర ప్రభుత్వం రవాణా ఖర్చును భరిస్తుందని, నిల్వ సౌకర్యాలూ కల్పిస్తుందని ప్రకటించారు. చిన్న, సన్నకారు రైతుల కోసం సమగ్ర వ్యవసాయ మోడల్స్ ప్రోత్సహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కేంద్ర సహాయ వ్యవసాయ మంత్రి భగీరథ్ చౌదరి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఐసీఏఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎం.ఎల్.జాట్ తదితర అధికారులు, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

# ఎంతో విజయవంతంగా ముగిసిన సాంస్కృతిక కిడ్స్ స్కూల్‌లో నిర్వహించిన రెండవ కరాటే బ్లాక్ బెల్ట్ ఎగ్జామినేషన్






















చైతన్యపురి/ నగర నిజం : చైతన్యపురి డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్ లోని సంస్కృతి కిడ్స్ స్కూల్ లో శక్తి కరాటే చాంపియన్స్ అకాడమీ, తెలంగాణ వాయ్యురో స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రెండవ కరాటే బ్లాక్ బెల్ట్ ఎగ్జామినేషన్ ఎంతో విజయవంతంగా ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సాంస్కృతి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డైరెక్టర్ విక్రాంత్ టెరాల, ప్రిన్సిపల్ డాక్టర్ మమత సింగ్, సాంస్కృతి కిడ్స్ ప్రిన్సిపల్ ప్రసిల్లా పల్లవి, వాడిర్యు కరాటే ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జనరల్ సెక్రటరీ కింగ్ కరాటే చాంపియన్ డోజో ఫౌండర్ రేంషి సిహెచ్ శ్రీనివాసరావు, నేషనల్ కోచ్ అండ్ ఫౌండర్ ఆఫ్ వింగ్స్ శోటకాన్ ఛాంపియన్స్ అకాడమీ షేహన్ దై టి. సాయికుమార్ లకు క్రీడాకారులను ఎంతో ప్రభావితం చేసిన వీరికి శక్తి కరాటే ఛాంపియన్స్ అకాడమీ ఆఫ్ ఇండియా ఫౌండర్ సెన్సై వి. శ్రీకాంత్ చారి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా సాంస్కృతి స్కూల్ యాజమాన్ లు చదువుతోపాటు క్రీడల వైపు ఎంతో ప్రోత్సహిస్తారని %శ్రీ% తెలిపారు. కరాటే మొగ ఆడవారికి ఆత్మ సంరక్షణ ఇస్తుందని తెలిపారు. అనంతరం ఎగ్జామినేషన్ లో ఉత్తీర్ణత సాధించిన క్రీడాకారులకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. పాల్గొన్న క్రీడాకారులకు అభినందనలు తెలుపుతూఇంకా జీవితంలో వారు ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. టాపర్లు గా నిలిచిన వారిలో నాగుల జాగృతి సాయి, నాగుల నిత్య పృస్త, జక్కోజు అశ్విత, కట టాపర్ సుర స్ఫూర్తి, కట టాపర్ చక్లి కార్తీక్, ఓడపల్లి ప్రభాత్, కంపెల్లి చరణ్య రెడ్డి, కంపెల్లి మిధున్ రామ్ రెడ్డి, బొడ్డుపల్లి సాయి వర్షిత్ ఉన్నారు.

# భారత్ ప్రతిభ నోబుల్ అవార్డు 2025 ను అందుకున్న ప్రముఖ సంఘ సేవకులు, ఎక్స్ రైల్వే ఎంప్లాయ్ డాక్టర్ కీర్ సాగర్ రామకృష్ణారావు



భగ్లింగంపల్లి/నగర నిజం : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శ్రీ ప్రగతి ఫౌండేషన్ భారత్ ప్రతిభ నోబుల్ అవార్డ్ 2025 ఈనెల ఎనిమిదో తేదీ ఆదివారం నాడు భాగ్లింగంపల్లిలోని సుందరాయ విజ్ఞాన కేంద్రంలో ప్రధానం చేసింది. ఇందులో భాగంగా శ్రీ ప్రతిభ ఫౌండేషన్ సమాజానికి ఎంతో నిస్వార్ధంగా చేసిన సేవలను గుర్తించి ప్రముఖ సామాజికవేత్త, ఎక్స్ రైల్వే ఎంప్లాయ్ డాక్టర్ కీర్ సాగర్ రామకృష్ణారావుకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే ప్రముఖ నటుడు బాబు మోహన్ చేతుల మీదుగా భారత్ ప్రతిభ నోబుల్ అవార్డు 2025 అందజేసింది. అనంతరం డాక్టర్ కీర్ సాగర్ రామకృష్ణారావు మాట్లాడుతూ ఈ అవార్డు అందుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఇప్పటివరకు ఎన్నో అవార్డులు అందుకున్నానని కానీ ఈ అవార్డు తనకు ఎంతో ఆత్మ సంతృప్తిని అందజేసింది అని అన్నారు. ఈ ఉత్సాహంతో సమాజానికి మరింత సేవ చేసి అత్యుత్తమ అవార్డులను పొందడానికి కృషి చేస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు. తనకి అవార్డు అందజేసిన శ్రీ ప్రతిభ ఫౌండేషన్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బాబు మోహన్ చేతుల మీదుగా తీసుకోవడం పూర్వ జన్మ సుకృతమని అన్నారు.

# అభివృద్ధి చెందుతున్న భారతదేశ భవిష్యత్తులో జియస్ఐ కీలక పాత్ర



నాగోల్, జూన్ 10 (నగర నిజం):నాగోల్ డివిజన్‌లోని GSI ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్‌లో 'Next Gen Geophysics 2025 - Unlocking Earths Hidden Treasuresపేరుతో జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (GSI) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సదస్సు ఘనంగా ప్రారంభమైంది. భూగర్భ సంపదలను ఆధునిక సాంకేతికతలతో విశ్లేషించేందుకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి కేంద్ర గనుల శాఖ పరిధిలో పనిచేస్తున్న GSI యాజమాన్యం తలపెట్టింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి భూగర్భ గణాంకాల ప్రాధాన్యతను వివరించారు. అభివృద్ధి చెందుతున్న భారతదేశ భవిష్యత్తులో GSI కీలక పాత్ర పోషిస్తోందని, ఆధునిక సాంకేతికతలతో భూగర్భ విశ్లేషణ మరింత సమగ్రంగా ఉండాలని అభిప్రాయపడ్డారు.ప్రత్యేక అతిథిగా హాజరైన మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ పరిశోధన ఆధారిత డేటా ఆధారంగా పర్యావరణ అనుకూలమైన గనుల తవ్వకాలు ఎలా సాధ్యమవుతాయన్న అంశంపై కీలకంగా మాట్లాడారు. భూగర్భ గణాంకాలు దేశ ఆర్థిక వ్యవస్థకు దోహదం చేస్తున్నాయని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ-సురేంద్రనాథ్ యాదవ్ పాల్గొన్నారు. అలాగే వివిధ రాష్ట్రాల నుండి విచ్చేసిన భౌతిక శాస్త్రవేత్తలు, పరిశోధకులు, నిపుణులు నూతన సాంకేతికతలపై చర్చలు జరిపారు. తక్కువ నష్టం కలిగించే తవ్వకాలపై ప్రదర్శనలు, డేటా విజువలైజేషన్ టూల్స్ వినియోగంపై వివరాలు వెల్లడించారు.కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి, %+ఎవీజ% డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నరసింహారెడ్డి, కార్పొరేటర్లు కళ్లెం నవజీవన్ రెడ్డి, మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షులు మేకల శిల్పా రెడ్డి, డివిజన్ అధ్యక్షులు, మహిళా మోర్చా నాయకులు, సీనియర్ నేతలు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near